## జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడికి ఘన సన్మానం

**కీసర, అక్టోబర్ 20:** మండల కేంద్రంలోని కేబీఆర్ గార్డెన్‌లో ఆదివారం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా రమేశ్‌గుప్త ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, వార్త దినపత్రిక ఎండీ గిరిష్‌సంఘీ విచ్చేశారు. అనంతరం రమేశ్ గుప్తను ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఆర్యవైశ్యులు, పలు పార్టీల నేతలు శాలువాతో ఘనంగా సత్కరించారు.

## బోడుప్పల్‌ను అభివృద్ధిలో ముందుంచడమే లక్ష్యం

**బోడుప్పల్, అక్టోబర్20:** బోడుప్పల్ నగరపాలక సంస్థను అన్ని రంగాల్లో ముందంజలో ఉంచడమే తన ధ్యేయమని మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ అన్నారు. ఆదివారం నగరపరిధిలోని 19వ డివిజన్‌లో కార్పొరేటర్ పవన్‌రెడ్డితో కలిసి రూ.90లక్షల నిధులతో నిర్మించనున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. హనుమాన్‌నగర్ నగర్ కాలనీ, కేశవ్‌నగర్ కాలనీకి నూతన సీసీరోడ్డు, బృందావన్ కాలనీ, భవానీనగర్ కాలనీ డ్రైనేజీ పనులు, లక్ష్మీనగర్ కాలనీ అభివృద్ధి పనులు,డివిజన్‌లో రోడ్ ప్యాచ్ వర్క్‌లకు ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ప్రవంతికిషోర్‌గౌడ్, కార్పొరేటర్ నర్సింహరెడ్డి, నర్సింహ, కల్యాణ్‌కుమార్, బీజేపీ నగర అధ్యక్షుడు శ్రీనివాస్, అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన పాల్గొన్న మేయర్ అజయ్‌యాద్, కార్పొరేటర్ పవన్‌రెడ్డి తదితరులు

# ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం

**మేడ్చల్, అక్టోబరు 20:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఎం ఆధ్వర్యంలో పోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు సీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు అశోక్ సూచించారు. సీపీఎం మేడ్చల్ మండల మహాసభలు ఆదివారం మేడ్చల్ పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాలలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మోదీ ప్రభుత్వం సరళీకృత ఆర్థిక విధానాలను అమలు చేసి, ధనికులకు మేలు చేసే పనిలో ఉందన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నికల పేరుతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పేద ప్రజలను పట్టించుకోకుండా హైడ్రా పేరుతో పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు.

పేద ప్రజలకు న్యాయం చేసేందుకు పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో సీపీఎం భవిష్యత్ కార్యాచరణపై చర్చించి, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

మండల ప్రధాన కార్యదర్శి నరేశ్

### మండల ప్రధాన కార్యదర్శిగా నరేశ్

సీపీఎం మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం జరిగిన మండల సభలో ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా నరేశ్‌తో పాటు సభ్యులుగా రమేశ్, నర్సింగ్‌రావు,ప్రశాంత్,కే.నర్సింగ్‌రావు,కొమురయ్య, వసంత, జ్యోతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గానికి జిల్లా కార్యదర్శి అశోక్ దిశా నిర్దేశం చేస్తూ మండలంలో అనేక సమస్యలు ఉన్నాయని, వాటిపై పోరాటం చేయాలని సూచించారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి అశోక్

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

**దుండిగల్:** సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ,మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు శంభీపూర్‌రాజు అన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు,కాలనీ సంక్షేమసంఘాల సభ్యులు,వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలు,బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్సీరాజును ఆయన కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.

## రెండు సెల్‌ఫోన్లు చోరీ

**మల్కాజిగిరి, అక్టోబర్ 20:** సెల్‌ఫోన్‌లు చోరీ చేసిన ఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బాధితుల కథనం ప్రకారం.. పీవీఎన్ కాలనీకి చెందిన తేజ ఉదయం పాలు కొనడానికి దుకాణానికి వచ్చాడు. బైక్‌పై ముగ్గురు యువకులు ఆ షాపు వద్దకు వచ్చారు. ఒక యువకుడు షాపు వద్ద డబ్బును కింద పడేశాడు. మీ డబ్బులు కిందపడిపోయాయని చెప్పాడు. తేజ డబ్బును తీసుకోవడానికి కిందకు వంగగానే ఏ మార్చి మిగతా ఇద్దరు చొక్కా జేబులో నుంచి సెల్ ఫోన్ చోరీ చేశారు. వెంటనే తెరుకున్న ఆయన వారిలో ఒకరిని పట్టుకోవడానికి యత్నించగా వాహనంపై ముగ్గురు పరారయ్యారు. మరో సంఘటనలో ఈస్ట్ ఆనంద్‌బాగ్‌కు చెందిన కుమార్ కూరగాయలు కొనడానికి వచ్చాడు. ఆయనను ఏమార్చి తన ముందు జేబులో నుంచి సెల్ ఫోన్‌ను చోరీ చేశారు. గత నెల వెంకటేశ్వరనగర్‌కు చెందిన సోమనారాయణ పాన్ షాపు వద్ద ఏమార్చి సెల్‌ఫోన్‌ను చోరీ చేశారు. నంబర్ ప్లేట్‌లేని వాహనంతో పాటు వారి ముఖాలకు మాస్కులు, తలకు హెల్మెట్ పెట్టుకున్నారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ ఫుటేజీల ద్వారా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## డీఎస్సీ ర్యాంకర్‌కు సన్మానం

**మేడ్చల్, అక్టోబరు 20 :** డీఎస్సీలో జిల్లా స్థాయిలో ఐదో ర్యాంకు సాధించిన మేడ్చల్ పట్టణానికి చెందిన మన్నె శ్రీకాంత్ యాదవ్‌ను ఆదివారం కౌన్సిలర్ కౌడె మహేశ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్‌యూఐ కార్యదర్శి లవంగు రాకేశ్ వంజరి, మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు గుండ శ్రీధర్ కురుమ, నాయకులు సాయికిరణ్, సుప్రీత్, కౌడె సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మన్నె శ్రీకాంత్‌ను సన్మానిస్తున్న కౌన్సిలర్ మహేశ్, నాయకులు

## మల్లికార్జున్‌నగర్ కాలనీ అధ్యక్షుడిగా అశోక్‌చారి

**ఉప్పల్:** చిలుకానగర్ డివిజన్ మల్లికార్జున్‌నగర్‌కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడిగా కొండోజు అశోక్‌చారి ఎన్నికైనారు. ఆదివారం కాలనీలో జరిగిన ఎన్నికల్లో అశోక్‌చారి 11 ఓట్లతో గెలుపొందారు. ఈమేరకు బీఆర్ఎస్‌పార్టీ నాయకులు ఏదుల్ల కొండల్‌రెడ్డి, తదితరులు అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా అశోక్‌చారి మట్లాడుతూ కాలనీ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని అన్నారు. కాలనీ అభ్యున్నతికి అందరితో కలిసి పనిచేస్తామన్నారు.

అశోక్‌చారి

## టీజీఓ ఆర్గనైజింగ్ సెక్రటరీగా డా.బోయ కుమార్

**ఉప్పల్, అక్టోబర్ 20:** తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా డా.బోయకుమార్ ఏకగ్రీవంగాఎన్నికైనారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల లైబ్రరీలో లైబ్రరియన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈమేరకు పలువురు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తామని చెప్పారు.

## కట్టమైసమ్మకు పూజలు

మేడ్చల్ : తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ఆదివారం కట్టమైసమ్మను దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.

## పేదల ఇండ్లను కూలగొట్టడం సమంజసం కాదు

**మేడ్చల్ రూరల్, అక్టోబర్ 20:** కష్టపడి పైసా పైసా గూడబెట్టి కట్టుకున్న పేదల ఇండ్లను కూలగొట్టడం సమంజసం కాదని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని అపర్ణ కానోపీ సముదాయంలో అదివారం నిర్వహించిన బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో పాల్గొన్న ఎంపీ ఈ సందర్భంగా మాట్లాడుతూ చెరువుల చుట్టూ కట్టుకున్న ఇండ్లల్లో 99 శాతం అక్రమాలు కావని, పట్టా భూముల్లో ప్రభుత్వ అనుమతితో కట్టుకున్నవేనని అన్నారు. రాష్ట్రంలో జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని, మాటలు గొప్పగా ఉన్నాయి గాని చేతలు మాత్రం లేవని ఎద్దేవా చేశారు. అనంతరం అక్కడ నిర్వహించిన బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ మోహన్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్, సరస్వతి మోహన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

## ఆకట్టుకున్న కూచిపుడి నృత్య ప్రదర్శన

**ఉప్పల్, అక్టోబర్ 20 :** ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం కూ చిపూడి నృత్యాలు ఆకట్టుకున్నాయి. ప్రణమామ్యహం, శ్రీసరస్వతి, హనుమచాలీసా, అంతయు నీవే, గంధం పూయరుగా,ప్రహ్లాద పట్టాభిషేక శబ్దం, రఘుకుల, అహ ల్య, తదితర అంశాలలో ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో గాయత్రి శేఖర్, సాగరిక, వైష్ణవి, లాస్య, నాగమణి, మీనాక్షి, సంధ్యారాణి, హవి షా, నోషితా, అక్షర పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న కళాకారులు

## పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో రక్తదాన శిబిరం

రక్తదానం చేస్తున్న పోలీస్ శిక్షణార్థులు

**మేడ్చల్ రూరల్, అక్టోబర్ 20:** పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మేడ్చల్ జిల్లా పరిధి గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని కండ్లకోయ శివారులో గల పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 250 మంది పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ప్రిన్సిపాల్ మధూకర్ స్వామి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర బాబు, పోలీస్ అధికారులు,శిక్షణార్థులు ఉన్నారు.

## తైక్వాండోలో ప్రమోద్‌కుమార్‌కు వెండి పతకం

**నేరేడ్‌మెట్,అక్టోబర్ 20:**స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వ హించిన తైక్వాండో జిల్లా లెవెల్ పోటీలు వికారాబాద్‌లో ఆదివారం ముగి శాయి. అండర్ 14 విభాగంలో వినాయకనగర్ డివిజన్‌లోని రాజధాని మోడల్ స్కూల్‌లో చదువుతున్న ప్రమోద్ కుమార్‌కు వెండి పతకం కైవసం చేసుకోగా, అండర్ 17 విభాగంలో సఫిల్‌గూడలోని లిటిల్ తెరిసా స్కూల్ చదువుతున్న రిషి కుమార్ సెలెక్టు అయినట్లు మల్కాజిగిరి తైక్వాండో అకాడమి చీఫ్ కోచ్ జగదీష్ బాబు, కొచ్ కీర్తి తెలిపారు. క్రీడాకారులను స్కూల్ ప్రిన్సిపాల్ అభినందించారు. అనంతరం కోచ్ జగదీష్ బాబు మాట్లాడుతూ క్రీడాకారులు మరిన్ని పథకాలు సాధించి అకాడమీలకు, పాఠశాలలకు కీర్తి ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు.

## బీరప్పగడ్డ వెల్ఫేర్ అసోసియేషన్-2 అధ్యక్షుడిగా జగన్

**ఉప్పల్, అక్టోబర్ 20:** చిలుకానగర్ డివిజన్ బీరప్పగడ్డ వెల్ఫేర్ అసోసియేషన్-2 అధ్యక్షుడిగా కొక్కొండ జగన్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా ఆదివారం జరిగిన సమావేశంలో అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ సంక్షేమానికి ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో పనిచేస్తామన్నారు. ఈ మేరకు పలువురు నేతలు శుభాకాంక్షలు తెలిపారు.